క్లుప్తంగా

వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి వారు

పెదపూడి: మండలంలోని సంపర వేంకటేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి శనివారం సందర్భంగా అలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు స్వామికి పంచామృతాభిషేకాలు, తులసి పూజ, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తలుపులమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే రాజా



నిడిగట్లలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు స్వాగతం పలుకుతున్న భక్తులు

మధురపూడి: కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామ దేవత తలుపులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. అమ్మవారికి పూజలు, నైవేద్యాలు సమర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అమ్మవారిని దర్శించి, పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులందరూ క్షేమంగా, సంతోషం ఉండేలా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నానన్నారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. రెండో రోజైన ఆదివారం తెల్లవారుజామున అమ్మవారికి భక్తులంతా నైవేద్యాలు సమర్పించుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు చిరునామా అన్నారు.

ముగిసిన నేషనల్ సింపోజియం

రాజానగరం: తూర్పుగానుగూడెంలోని ఐఎస్టీఎస్ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన నేషనల్ సింపోజియం శనివారం సాయంత్రం ముగిసింది. బయో ఇన్ఫర్మేటిక్స్, బయో మెడికల్ అప్లికేషన్ల కోసం కృత్రిమ మేధా హైపెర్పార్మెన్స్ కంప్యూటింగ్ అప్లికేషన్స్‌పై కేంద్ర ప్రభుత్వం పరిధిలోని సీఎస్ఐఆర్ సహకారంతో ఈ సింపోజియం జరిగింది. దేశవ్యాప్తంగా 86 మంది అధ్యాపకులు పాల్గొని, తమ పరిశోధన పత్రాలను సమర్పించారు.

వసతి గృహాల్లో దోమల నివారణకు చర్యలు



జి.కొత్తపల్లి వసతి గృహంలో దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

గోకవరం: డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని నాలుగు ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. జి.కొత్తపల్లిలో ఎంపీహెచ్ఈఓ వైఎస్ రాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంజీవయ్యనగర్ సాంఘిక సంక్షేమ వసతిగృహంలో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ గర్ల్స్, బాయ్స్ హాస్టల్స్, వీరలంకపల్లిలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోనూ దోమల మందును పిచికారీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు జి.పవన్, జీవీవీ రమణ, గోకవరం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి



చక్రద్వారబంధంలో ప్రోత్సాహకాలను అందుకుంటున్న విద్యార్థులు

రాజానగరం: ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో చదువుపై మరింత శ్రద్ధ పెట్టి మీరు ఎంచుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రయత్నించాలని ఎంపీపీ మండారపు సీతారత్నం, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు «జగనన్న ఆణిముత్యాలు» పథకం ద్వారా ప్రభుత్వం నగదు ప్రోత్సాహాన్ని మంజూరు చేసింది. మండలంలోని కానవరం, చక్రద్వారబంధం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయా ప్రోత్సాహకాలను విద్యార్థులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, వేమగిరి కృష్ణ, ఎంఈఓ జ్యోతిప్రసాద్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్బీకేలు రైతు నేస్తాలు



పెదపూడి మండలం రామేశ్వరంలోని రైతు భరోసా కేంద్రం

- గ్రామాల్లోనే ఎరువులు, విత్తనాల అందజేత
- ఆనందం వ్యకం చేస్తున్న అన్నదాతలు

పెదపూడి: గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయం దండగ అంటూ రైతులను అవమానించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అడుగడుగునా అండగా నిలబడుతున్నారు. ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలు గ్రామాల్లో వ్యవసాయ విప్లవాన్ని తీసుకొచ్చాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. ఆర్‌బీకేల ద్వారా సొంత గ్రామంలోనే రైతులకు కావాల్సిన అన్ని రకాల సేవలు అందుతున్నాయి.

పెదపూడి మండలంలో 18 రైతు భరోసా కేంద్రాల్లో 12,300 మంది రైతులకు సేవలందిస్తున్నారు. ఖరీఫ్‌కు మండలంలో 18,000 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. 2,221 మంది రైతులకు పంట రుణ అర్హత కౌలు కార్డులు పంపిణీ చేశారు. గత నాలుగేళ్లలో రైతులకు 4 వరి కోత యంత్రాలు, 4 పెద్ద ట్రాక్టర్లు, 9 పవర్ టిల్లర్లు పంపిణీ చేశారు.

రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల సేవలు

గతంలో రైతులకు ఏ అవసరం వచ్చినా మండల కేంద్రాల్లో ఉండే వ్యవసాయశాఖ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులు వారి సొంత గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. ఆర్బీకేల్లో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సలహాలు ఇస్తుండడం ఎంతో ఉపయోగకరంగా మారింది.

కియోస్కులతో ఎన్నో ప్రయోజనాలు

ఆర్‌బీకేల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాలతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు 48 గంటల్లోనే నేరుగా రాయితీపై రైతులకు అందుతున్నాయి.

ఎరువులు, విత్తనాలు పంపిణీ

ఆర్‌బీకేల ద్వారా రాయితీపై రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనిముట్లతో పాటు గ్రూపుగా ఏర్పడిన రైతులకు ట్రాక్టర్లను రాయితీపై అందిస్తున్నారు.

ఈ–క్రాప్ నమోదు

ప్రతి రైతు వారు సాగు చేసిన పంటలకు ఈ–క్రాప్ నమోదు చేయించుకుంటున్నారు. తద్వారా విపత్తులు, తుపాన్లు కారణంగా పంట నష్టపోతే ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం పొందే అవకాశం కలిగింది. ఈ–క్రాప్ సర్టిఫికెట్ ద్వారా రైతులకు బ్యాంకులు పంట రుణాలు అందజేస్తున్నాయి.

మండలంలో వైఎస్సార్ రైతు భరోసా లబ్ధి వివరాలు

సంవత్సరం	రైతులు	లబ్ధి(రూపాయిల్లో)
2019	6486	6,71,13,400
2020	6474	6,82,61,870
2021	7507	7,77,26,123
2022	8052	10,89,46.544
మొత్తం	28,519	32,20,47,937
ఇన్‌పుట్ సబ్సిడీ		
2019	6038	36,78,500
2020	4601	3,44,79,634
2021	7173	5,76,74,879
2022	827	56,77,260
మొత్తం	18,639	10,15,10,273
సున్నా వడ్డీ రుణాలు		
2019	1941	41,45,505
2020	2946	35,95,334
2021	3012	77,22,768
మొత్తం	7,899	1,54,63,607

తక్కువ ధరకే ఎరువులు, విత్తనాలు



నేను 32 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నాను. ఆర్బీకేలను గ్రామాల్లో ఏర్పాటుచేసి రైతులకు సేవలందించాలనే ముఖ్యమంత్రి ఆలోచన అమోఘం. రైతుల సంక్షేమం కోసం ఇంతలా పనిచేసిన ముఖ్యమంత్రిని చూడలేదు. మార్కెట్ ధర కంటే రైతు భరోసా కేంద్రాల్లోనే ఎరువులు, విత్తనాలు తక్కువ ధరకు లభిస్తున్నాయి.

– తోటకూర సత్యనారాయణ, రైతు, కరకుదురు

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలను రైతులకు రాయితీపై అందిస్తుంది. రైతు భరోసా కేంద్రాల్లో ఈ–క్రాప్ బుకింగ్‌తో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రకృతి వైపరీత్యాలతో పంటకు నష్టం వాటిల్లితే పంటల బీమా లభిస్తుంది. రైతుల కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– జి.అప్పారావు, కౌలు రైతు, రాజుపాలెం

రైతులకు మెరుగైన సేవలు



రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే సేవలపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు మెరుగైన సేవలందుతున్నాయి. ముఖ్యంగా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నాం.

– టీవీఆర్ మణిదీప్, మండల వ్యవసాయాధికారి

జగనన్న సురక్షకు అపూర్వ స్పందన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రూపాయి ఖర్చు లేకుండా, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వివక్షకు తావు లేకుండా చేపడుతున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమం సామాన్యుడికి భరోసా కల్పిస్తోందన్నారు. సమావేశంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఏడుకొండలు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్ఎస్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదూరి డేవిడ్‌రాజు, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి పడాల వెంకటరెడ్డి, మండల ప్రచార విభాగం కమిటీ అధ్యక్షుడు తేతల వెంకటరెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు నల్లమిల్లి సుజాత, బొడ్డు సునీత తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి

జగనన్న సురక్షతో పేదలకు భరోసా

పెదపూడి: జగనన్న సురక్షతో పేద ప్రజలకు భరోసా లభిస్తుందని జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి అన్నారు. కాండ్రేగులలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేవీవీ సత్యనారాయణ, తహసీల్దార్ టి.సుభాష్, ఎంపీడీఓ పి.విజయభాస్కర్, ఈఓపీఆర్డీ మన్యం శ్రీనివాసు చౌదరి, మండల ప్రత్యేక అధికారి రామరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి జగన్ పెద్దపీట

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- చందన్ నాగేశ్వర్‌తో కలిసి పీహెచ్‌సీ నిర్మాణానికి శంకుస్థాపన



స్థల దాత సీతామహాలక్ష్మి, కుటుంబ సభ్యులను అభినందిస్తున్న జక్కంపూడి రాజా తదితరులు

కడియం: ప్రజల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కడియపులంకలో రూ.2.17 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి రూరల్ కోఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజులతో కలిసి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందువరుసలో ఉందని, వైద్య రంగానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలనే అది సాధ్యమైందని జక్కంపూడి రాజా పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన 26 జిల్లాల్లో మెడికల్ కాలేజీలతో పాటుగా ఆసుపత్రులను నిర్మించేలా చర్యలు చేపడుతున్నారని, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక ఏరియా ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గంలో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రతి మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ద్వారా 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్నారన్నారు. కడియం మండల ప్రజల జనాభా ప్రాతిపదికన ప్రకారం మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని భావించి నూతనంగా ప్రస్తుత ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.

స్థల దాతకు ఘన సత్కారం

పీహెచ్‌సీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన అన్నందేవుల సీతా మహాలక్ష్మికి ప్రముఖుల చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రూరల్ కో–ఆర్డినేటర్ చందనా నాగేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య కేంద్రానికి ఎంతో పెద్ద మనసుతో అన్నందేవుల సీతారామలక్ష్మి సుమారు రూ.5 కోట్ల విలువ గల స్థలాన్ని అందజేశారన్నారు. ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, డీసీసీబీబి బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు, డాక్టర్ అనుసూరి పద్మలత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, సొసైటీ చైర్మన్లు తిరుమలశెట్టి శ్రీను, వెలుగుబంటి అచ్యుతరామ్, వేమగిరి మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, మండల యూత్ కన్వీనర్ కొత్తపల్లి మూర్తి, ఐఎన్ఏమాజీ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు ఆరేటి వెంకట్రావు, ఊటుకూరి శైలజ పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి అండగా..

వలంటీర్లకు వందనం



భ్రమరాంబకు పింఛను అందజేస్తున్న వలంటీర్

రాజానగరం: రాజానగరంలో రామాలయం వద్ద ఉంటున్న ముచ్చకర్ల భ్రమరాంబ రోడ్డు ప్రమాదంలో వైకల్యానికి గురైంది. చికిత్స అనంతరం ఆ ప్రాంతానికి చెందిన వలంటీరు శీరంశెట్టి అనంతలక్ష్మి చెప్పడంతో వికలాంగుల పింఛనుకు దరఖాస్తు చేసుకుంది. అయితే వైకల్యానికి సంబంధించి ధృవీకరణ పత్రాన్ని వలంటీరు సదరన్ క్యాంపులో వైద్య పరీక్షలు చేయించి, మరోసారి దరఖాస్తు చేయించింది. జనవరి నుంచి భ్రమరాంబకు వికలాంగుల పింఛను వస్తుంది. వైఎస్సార్ చేయూత రావడంలో కూడా వలంటీర్ కృషి ఎంతో ఉందని భ్రమరాంబ తెలిపింది. ప్రభుత్వ పథకాలను సకాలంలో అర్హులైన వారికి అందజేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రాణాలను కూడా లెక్క చేయకుండా సేవలందించారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్..



ఆస్పత్రిలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వసంతరావు

పెదపూడి: పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో చక్కపల్లి నాగరత్నం అనే వృద్ధురాలి కాలికి దెబ్బ తగిలి ఆస్పత్రిలో ఉన్నప్పుడు ఆ ఏరియా గ్రామ వలంటీర్ ఏలేటి వసంతరావు ఆస్పత్రికి వెళ్లి ఫించన్ అందించాడు. కదల్లేని పరిస్థితిలో, కనీస ఖర్చులకూ ఏమీ లేనప్పుడు వలంటీర్ వసంతరావు ఆమెకు పింఛన్ అందజేశారు. వలంటీర్ సేవలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో పింఛన్ తీసుకోవడానికి వెళ్లలేకపోతే ఆ నెల పింఛన్ అందేది కాదని, కాని ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో ఆస్పత్రిలో ఉన్నా సరే వలంటీర్ వచ్చి పింఛన్ అందజేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

18న గ్రామాల్లో 'జగనన్న సురక్ష'

సీతానగరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు శనివారం ఎంపీడీఓ కె.రమేష్ తెలిపారు. రఘుదేవపురం–1లో తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ టీమ్, బొబ్బిల్లంక–1లో ఎంపీడీఓ టీమ్ గ్రామసభ నిర్వహిస్తారన్నారని తెలిపారు.

నేడు చినకొండేపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వం

సీతానగరం: చినకొండేపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్ శనివారం తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

రేపటి నుంచి రెప్కో 400 నూతన పథకం ప్రారంభం

ప్రకాశం నగర్: రెప్కో 400 నూతన డిపాజిట్ పథకాన్ని సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్టు బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.పవన్‌చంద్ర శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. 400 రోజులకు సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ, ఇతరలకు 7.75 శాతం వడ్డీ ఇస్తారన్నారు. ఈ వడ్డీ ఒక నెల, మూడు, ఆరు నెలల ఒక్కసారి తీసుకునే సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. మహిళల కోసం ప్రత్యేకంగా 18 నెలల కాలపరిమితి డిపాజిట్లపై 7.65 శాతం వడ్డీ ఇస్తున్నట్టు తెలిపారు. 90 రోజుల నుంచి ఒక ఏడాది కాల పరిమితి డిపాజిట్లపై కూడా పెంచామన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక టి.నగర్‌లోని బ్రాంచీ కార్యాలయాన్ని ఖాతాదారులు సంప్రదించాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యత పోటీల్లో తృతీయ స్థానం



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ–2 సత్యనారాయణ తదితరులు

పెదపూడి: రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన పెదపూడి గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు తేజశర్మ, మనోహర్‌లను ఎంఈఓ–2 సీవీవీ సత్యనారాయణ అభినందించారు. విద్యార్థులు కాకినాడ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ నెల 14న విశాఖపట్టణంలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించి ఒక్కొక్కరు రూ.10 వేల నగదు, సర్టిఫికెట్స్ పొందారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సత్యనారాయణ, ఉపాధ్యాయులు వినయ్, ఉదయకుమార్, గిరి పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో ఏర్పాటు చేసిన వసుధ ఫ్యాషన్ లైఫ్ స్టైల్‌లో ప్రదర్శన, విక్రయాలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్, సీతాకాంత్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జేఎన్ రోడ్డులోని జేకే గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో గృహిణులు, మహిళలు, విద్యార్థినులకు ఉపయోగపడేలా దేశ నలుమూలల నుంచి ప్రఖ్యాతి పొందిన సుమారు 50కు పైగా డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ముంబయి, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లను తీసుకొచ్చి నగర ప్రజలకు లేటెస్ట్ డిజైనర్ వస్త్రాలను పరిచయం చేసినట్టు తెలిపారు. ఈ ప్రదర్శన 17వ తేదీ రాత్రి 9 గంటల వరకూ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రమాదేవికి ఘన సత్కారం

ప్రకాశం నగర్: తెలుగు ఉపన్యాసకురాలు వి.రమాదేవిని తమిళనాడులోని హోసూరులోని ఆంధ్ర సంస్కృతి భవనంలో శనివారం ఘనంగా సత్కరించారు. 82 పైచిలకు రచనాలు చేసిన కోట జయలక్ష్మి రచనలపై పద్య రచన చేసినందుకు గాను ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లిమిల్లి శేషారెడ్డి, కోఆర్డినేటర్ ఈవీఎల్ నాయుడు, డైరెక్టర్లు సుగుణారెడ్డి, గంగిరెడ్డి తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.